# క్షేత్రపాలిక

## లలితాదేవి

''ఎక్కడి దానవే బాలికా?''

''ఆర్యా! తూర్పు సముద్ర తీరాన ఆవాసముంటున్న శబర జాతుల వారి ఇంటి ఆడపడుచును. శ్వేతగిరులలో శబరగణ పాలకుడయిన నిశుంభుడు నా ముత్తాత!''

''ఈ బాలకుడు ఎవ్వడు?''

''క్షేత్ర జాతుడే నయ్యా!''

''ఓహో... వీని పేరేమి?''

''వీనికి కూడా నిశుంభుడనే నామకరణం చేశాను!''

''ఏరా బాలకా! నీవు నీ కులపతి, మూల పురుషుడయిన నిశుంభుని అంతవాడవు కాగలవా?''

''మేము అంతటి వారము కాగలము'' అన్నాడు బాలకుడు.

అతని కన్నులు రాజీవ పత్రాలవలె విరాజిల్లుతున్నాయి. నుదురూ, నాసికాగ్రం ఎత్తుగా వున్నాయి.

''శాబరీ! ఈ విచిత్రమేమి? వీనిలో రాజలక్షణాలు గోచరిస్తున్నాయి. నీ క్షేత్ర జాతుడంటున్నావు కదా! ఇదెలాసాధ్యమయింది?''అన్నారు మహర్షి ఆపస్తంబుడు.

ఆంధ్ర గణాలను సమీకరించి, ఆంధ్ర జీవవాహినిని సూత్రీకరించిన మహామేధావి ఆపస్తంబుడు!

గృహ్య సూత్రాలను రచించిన బోధాయముని శిష్య శేఖరుడు! ఉద్దాలక, వాజసనేయ సూత్రకారులను ఆదర్శంగా పెట్టుకుని ఆంధ్రజాతికోసం శౌచ సూత్రాలను రచించిన జ్ఞాన సాగరుడు! అనుభవాలతో పండిన పలితకేశాలు జీరాడుతున్నాయి. కఠ మహర్షి చెప్పిన ఎనిమిది యాజుషములతో తైత్తిరీయ బ్రాహ్మణాలను అనుసంధానం చేసి ఏకాగ్నికాండను కల్పించిన వేదవిద్యా విశారదుడు!

యజుర్వేదంలో ఆంధ్ర పాఠాన్ని కల్పించి, వేదాలున్నంతకాలం ఆంధ్రుల కీర్తిపతాకం విజ్ఞాన వీథులలో రెపరెపలాడేటట్లుగా చేసిన అఖండ ప్రజ్ఞాధురంధరుడు! ప్రతిష్ఠాన నగరానికి అల్లంత దూరాన అడవులలో ఆశ్రమాన్ని నిర్మించి గంగా తరంగిణులనే పవిత్రం చేస్తున్న తపోశాలి!

పండిపోయిన కనుబొమ్మలు తెల్లగా విరిశాయి. ఆ శాబర బాలకుడు క్షత్రియ క్షేత్రజాతునిలా మాటాడడం అమితాశ్చర్యాన్ని కల్గించింది. శబరకాంత తటాలున వొంగి ఆ మహర్షి పచ్చని పాదాలకు నుదురు తాకించింది. తల్లితోపాటు బాలుడు కూడా పాదాభివందనం చేయలేదు.

''మహర్షులకు వందనాలు'' అన్నాడు రాజసంగా చేతులు ముకుళించి. వాని ప్రవర్తన అచ్చెరువుగొలుపుతోంది.

''ఆర్యదేవా! ఆంధ్ర జాతి జీవన సముద్ధారకా! ఏమని చెప్పనయ్యా! ప్రతిష్ఠాపురాన్ని పాలిస్తున్న ఆంధ్ర నాయకుడు చంద్రభాగుని పుత్రుడే వీడు!''

''చంద్రభాగుని పుత్రుడా? ఇదేమి విపరీతమే శాబరీ! చంద్రభాగుడు ప్రతిష్ఠా నగరానికి ఏలిక! నీవేమో తూర్పు సముద్ర తీరాన శ్వేతగిరులమీద ఆవాసముంటున్న శబరకాంతవు. నా క్షేత్ర జాతుడంటున్నావు! చంద్రభాగుని బీజమే నంటున్నావు! మతి చలించినదా ఏమి? మహర్షుల ఎదుట నిలిచి మాటాడుతున్నానని మరచినావా? ఆనాడు నీ ముత్తాత అయిన నిశుంభుని వధించి ఆంధ్ర మహావిష్ణువు ఆంధ్ర సామ్రాజ్యాన్ని సంస్థాపించినాడు. అప్పటినించి శాబరులు, నాగులు, భోజకులు, మహిషకులు, అర్మకులు అందరూ ఆర్య గణానికి శత్రువులయినారు! ఆ శత్రుత్వాన్ని ఈ అప ప్రథతో తీర్చుకోవాలని సంకల్పించినావా? శిక్షార్హురాలవు కాగలవు! లేదా శాపగ్రస్తురాలవు కాగలవు!'' అంటూ కన్నులు విశాలం చేసి, కంఠస్వరాన్ని పెంచి హెచ్చరించినారు మహర్షి!

ఆ శాబరకాంత కన్నీరు మున్నీరుగా విలపించింది.

''అమ్మా! ఎందుకలా ఏడుస్తావు. కన్నీరు కష్టాలను తీర్చగలదా?'' అంటూ నమరించి తల్లి చెక్కిళ్ళను పద్మపత్రాలవంటి అరచేతులతో అద్ది ఓదార్చాడు బాలకుడు.

''నాయనా! కన్నీరు తుడుచుకోగలం కాని కష్టాలను తీర్చుకోగలమా? దయా సముద్రులయిన మహర్షులే అనుమానించారు. దేవుడే కాదన్న తరువాత మనకింక దిక్కెవ్వరు'' అంది శాబరి రుద్ధమయిపోయిన కంఠస్వరంతో.

''అమ్మా! రాజరక్తం నాలో ప్రవహించే మాటే యథార్థమయితే నేను రాజ్యం స్థాపించలేనా? నిన్ను రాజమాతగా ప్రతిష్ఠించలేనా?'' అంటూ వీరాలాపం చేశాడు పదేళ్ళ బాలుడు!

మహర్షి కన్నులు చికిలించినారు.

ఇందుకే కాబోలు అగ్నిశేషం, శత్రుశేషం, ఋణశేషం వుంచరాదని నీతికోవిదులు చెప్పారు అని భావించాడు.



ప్రతిష్ఠాత్మకమయిన గౌరవాన్ని సాధించిపెట్టారు మీరు. అంతటి మహర్షులు ఒక ఆడదానికి అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకుంటారా? పుణ్యమూర్తులు కదా! నాకు పాదదర్శనం ఇప్పించండి. అప్పుడే మీ పాదాలు వదలి వెళ్ళిపోతాను" అంటూ మహర్షి పాదాలను పట్టుకుందామె.


ఆపస్తంబ మహర్షి ఆ పండితురాలి మాటలకు చలించిపోయారు. ఆమెకు ఆర్య అనార్య సంప్రదాయాలు అన్నీ తెలుసు! నిశుంభుని మనుమరాలు కదా మరి!

"నాయీ! చంద్రభాగుడు నీకు తెలుసా?" అన్నారు మహర్షి.

"ఆర్యదేవా! గతించిన గోదావరి పుష్కరాల సమయంలో చంద్రభాగుడు శ్వేతగిరుల నుండి [illegible] వచ్చారు. నా అందచందాలను మెచ్చుకుని నన్ను రాక్షస వివాహం చేసుకున్నారు. మహాదేవుడు పశుపతి కదా! ఆ రాక్షస వివాహానికి ఆ పశుపతి ఒక్కడే సాక్షి మాకు. ఆ కలయికలో రాజ తేజంతో నా క్షేత్రం పండిందయ్యా! నా నిశుంభుడు ఉదయించినాడు... ఇంతకాలం క్షేత్రపాలునికోసం ఎదురుచూచాను. వారు రాలేదు. వార్త అయినా పంపించలేదు. ఇంక నా బాలకుడు పెరిగి పెద్దవాడవుతున్నాడు. మీవంటి మహర్షుల గురుకులంలో చేరి వీర విద్యలు అభ్యసించాల్సిన సమయం ఆసన్నమయింది కదా! [illegible] క్షేత్రపాలుని [illegible] అని మనువు నిర్ధారించినాడు కదా! అందుకే అప్పగించిపోవాలని వచ్చాను! ఈ మాటలు మీ పవిత్ర పాదపద్మాల సాక్షిగా చెప్తున్నాను. నేను చెప్పిన దానిలో ఒక అక్షరమయినా పొల్లులేదు. శ్వేతగిరులలో [illegible] మూలాలకోసం భూమిని శుద్ధరించుకుంటూ [illegible] శుతకాంతను. మీరు కన్నెర్ర చేస్తే నేనెంతటి దానను! ఆంధ్రులను సమీకరించి ఒక జాతిగా నిర్మించే [illegible]

# దివ్యత్వం

ఏ రూప కారణమొ
ఈ దీప తోరణము!
ఏ కాంత వితరణమొ
ఈ కాంతి పూరణము!
ఏ మహోపతి రణమొ
ఏమి సంస్కారణమో
ఏ మహా వివరణమొ
ఈ మహోద్ధరణమ్ము!!
ఏధ్వాంత హరణమో
ఈ వింత కరణమ్ము!



ఏ సమాదరణమో
ఈ మహావతరణము!
జ్ఞానాగ్ని వరణమే
తిమిరాప హరణమ్ము
స్నేహం ప్రకరణమే
స్వాత్మావ తరణమ్ము
ఇది సుధా చరణమ్ము
ఇది సుధీ ప్రేరణము
ఇది శాంతి భరణమ్ము
ఇది సత్య కిరణమ్ము!!

—పాయల సత్యనారాయణ

"శాబరీ! నీవు బాలకుని తీసుకుని రాజమందిర ద్వారందగ్గర వేచివుండు. త్రేతాగ్నులను ప్రజ్వలించి మరికొంత సేపటికి నేను వస్తాను" అంటూ లేచారు ఆపస్తంబ మహర్షి! దండ కమండలాలు అందుకున్నారు.

మేలుజాతి కర్ర తో తయారుచేసిన పాదరక్షలను ధరించి వెళ్ళిపోయినారు. కన్నీరు తుడుచుకుంది శబర కాంత!

"నాయనా! మనకు మంచికాలం ఆసన్నమవుతోంది! నీవు ఈ మహర్షి శిష్యుడవై వీరాధి వీరుడవై అటు ఆంధ్ర రాజరక్తానికి, ఇటు నిశుంభాదుల శౌర్య పరాక్రమాలకు వారసుడవు అనిపించుకోవాలి!" అని ఆమె బిడ్డను అక్కున జేర్చుకుంది.

"అలాగే అమ్మా! నేను వీరాధివీరుడనై నీకు వీర మాత! అన్న బిరుదు సమకూర్చుతాను" అన్నాడు బాలకుడు.

ప్రతిష్ఠానగరం మరెంతో దూరంలో లేదు.

** ** **

"మహర్షులకు ప్రణామములు! వేద విజ్ఞానపు పాల పుంతలో ఆంధ్ర సంస్కృతిని వెలిగే తారగా తీర్చిదిద్దిన ఆపస్తంబ మహాపురుషులకు ఎదుర్కోలు!" అంటూ, సింహాసనం దిగి ఎదురుగా నడిచి వచ్చాడు చంద్రభానుడు.

నిండు సభా మధ్యంలో మహర్షికి పాదాభివందనం చేశాడు. "చిరయశో విశాలుడవు కావాలి రాజా! ధర్మం తప్పక ఆంధ్ర ప్రశస్తిని నువ్వు కాపాడాలి" అంటూ ఆశీర్వదించాడు మహర్షి!

ఆయనకు సభలో ఉన్నతోన్నతమయిన ఆసనం ఇవ్వబడింది. సభలోని విశేషాలను చూడాలని వచ్చిన ప్రజల మధ్య ఒదిగిపోయి నిలబడి వుంది శాబరి బాలకునితో!

"ఊరక రారు కదా మహాత్ములు" అన్నాడు రాజు!

"అవును రాజా! నీమీద ఒక అభియోగంతెచ్చాము."

"మా మీదా! అభియోగమా? మమ్ములను శాసించ గలరు! తప్పచేస్తే శపించగలరు! మీరు అభియోగించుట, ఏమిటి? మహర్షి! మమ్ములను పరీక్షించదలినారా" రాజు ముఖంలో చిరుదరహాస రేఖలు దోబూచులాడినాయి.

ఆ చిరునవ్వుతో నా మనసుని చిత్తుచేశాయి అనుకుంది ప్రజల మధ్య ఒదిగిపోయి నిలిచి వున్న శాబరి.

"అమ్మా! మా నాన్నగారు అంగరంగ వైభవాలతో విరాజిల్లుతూంటారని చెప్పేదానవు కదా! వీరేనా మా నాన్నగారు?" అంటూ ఆశగా తల ఎత్తి తల్లివంక చూచాడు డింభకుడు.

"తప్పురా తండ్రీ! ఆ మాట పెద్దగా అనకూడదు" అంటూ అరచేతులు అడ్డుంచి వాడి నోరు మూయించింది శాబరి.


"రాజా! పరిహాసాలకు ఇది సమయం కాదయ్యా! ఆంధ్ర పౌరుషానికీ, ఆంధ్ర ప్రశస్తికీ సంబంధించిన


"CALLING ARCHITECTS, ENGINEERS & DESIGNERS"

"STAEDTLER" The Incomparable, Makers of Superlative quality Drawing Instruments & Accessories, now offers a wide range of their Products of the same high quality, high efficiency and long lasting.

"STAEDTLER" spells soul to your drawings and designs.

STAEDTLER
WEST GERMANY




FOR FURTHER DETAILS CONTACT: SOLE STOCKIST FOR A.P.
RAJENDRA AGENCIES
11-44-63, Kummari Street, Main Bazar, VIJAYAWADA-520 001.

AAA

సమస్య! గతించిన గోదావరి పుష్కరాల సమయంలో నువ్వు శ్వేతగిరులకు వెళ్ళావా?" తీవ్ర కంఠ స్వరంతో ప్రశ్నించారు మహర్షి!

"అవును గురుదేవా వెళ్ళాను!"

అక్కడ నీవొక శబర కాంతను వివాహం చేసుకున్నావా?"

"అవును! రాక్షస వివాహం!!"

"మనువు సామాజిక ధార్మిక జీవితాలను సూత్రబద్ధం చేశాడు. ఎంతో అధునాతనంగా ఆలోచించాడు రాజా! కాని కొన్ని విషయాలలో ఈ ఆపస్తంబుడు మను ధర్మాలను శంకించుతున్నాడు. ఇప్పుడేం జరిగిందో చూచావా! ఎనిమిది విధాలుగా వివాహాలను అంగీకరించాడు మనువు. అందులో రాక్షస వివాహం ఒకటి! కాని, అందువల్ల జరిగే దుష్పరిణామాలు చాలా దారుణంగా వుంటున్నాయి. శాబరిని రాక్షస వివాహం చేసుకున్నావు సరే! ఇప్పుడామెను అంతఃపుర కాంతగా స్వీకరిస్తావా?"

"అలా అని ఆమెతో నేను అనలేదు."

"అందుకేనయ్యా ఉత్తమమైన రాజ బీజాలను, సుక్షేత్రాలకు మాత్రమే పరిమితం చెయ్యాలని నేను అన్నాను. మను ధర్మాలను ఆపస్తంబుడు ఖండించినా... వాపోయేవారే కాని, నా హృదయాన్ని ఎవరు అర్థం చేసుకున్నారు? ఆనాడు ఆంధ్రులు అనార్య సంపర్కంతో వర్ణాశ్రమ ధర్మాలను కోల్పోయి వున్నారు. వివాహ వ్యవస్థను ఛిన్నా భిన్నం చేసుకున్నారు. అతలా కుతలమైపోయారు. దక్షిణాదికి వలస వచ్చిన ఆంధ్రులు సర్వ ధర్మాలను కోల్పోయిన దశకు చేరుకున్నారు. ఎక్కడో యమునా తీరాన సాల్వవతీకురూశ దేశాలలో ఉండవలసిన వారు గోదావరి తీరానికి ఎందుకు రావాలి? రాజ్యకాంక్షతోనే కదా!

నేను యమునా తీరం నించి హృదయం నిండిన ఆవేదనతో గోదావరీ తీరానికి వచ్చాను. రాజులు నా మాటలు మన్నించారు. మన ఆంధ్రులు మళ్ళీ సూత్రాలను నిర్మించుకుని క్రమబద్ధమయిన జీవితం ప్రారంభించారు.

ఒక ఆంధ్రుడు నయిన నేను యమునా తీరం వదలి రావలసి వచ్చింది ఎందుకో తెలుసా?

ఆంధ్ర విష్ణువు రాజ్య కాంక్షతో దక్షిణాదికి వచ్చాడు. నిశుంభుని వధించి కృష్ణా గౌతమీ నదుల మధ్య ఆంధ్రరాజ్యం స్థాపించాడు. అది మహానదికి ఉపనది అయిన తెలువాహ వరకూ విస్తరించింది. మంచిదే!

శ్రీశైల, కాళేశ్వర, దాక్షారామ భూముల మధ్యతీరం ... పేరు తెచ్చుకున్నాము.

... ... అంటూ ద్వీపంలోను మన ఆంధ్ర జాతి, ... ... ఒక గుర్తింపును పొందుతున్నాయి.

ఈ పరిణామం ... ... ఆనాడు ఆంధ్ర విష్ణువు నించి ఈ నాటి ... ఎంతో క్లిష్టమయిన చరిత్ర సాగింది కాని ... ... ఛిన్నమయింది!

మరొక ఆంధ్ర విష్ణువే, మరొక ఆపస్తంబుడో ... ఆంధ్రులను ఉద్ధరించ... ... హిమాలయాలకు పోతున్నాను. రేపు ... ... ఆపస్తంబుడు

# గుండెగూటిలో చిలక

నా గుండెలో గూడు కట్టుకుంటది చిలక

ఈ గుండెలో పాట పాడుకుంటది చిలక

గుత్తి వరికంకులు గిముకుంటుంటే

పట్టు పావడాలో ఆట్టుతుంటది

వరి పుల్లలు సుట్టుకుంటుంటే

పిడుగు వేసుకుంటే నిలుచుకుంటది

పచ్చని వాసన కొడుతుంటే

గులాబీ అత్తరుపులు చల్లుతుంటది

సుతిసుతిగ అంత ఉంటుంటే

మంచి గంధం పాల పూస్తుంటది

తూగుటాటకి నోస్తుంటే

పొంపాట పాడుకుంటది

ఎగిరి దూకి పోతుంటే

అలికి ఏటిపాట పెడతుంటది

—సింగిసెట్టి సంజీవరావు

... సింహాసనం దిగి వచ్చాడు. ... చాడు.

"గురుదేవా! అంతటి విపత్తు ఏమి వచ్చిందయ్యా! మీరు లేని ఆంధ్ర రాజ్యం, ఆంధ్ర సంస్కృతి వెన్నెల లేని రాత్రి వంటిదయిపోతుంది.

అంతగా పోవాలనివస్తే నేనే వానప్రస్థం తీసుకుంటాను. బిడ్డలకు రాజ్యం అప్పగించి వెళ్ళిపోతాను అంటూ అర్థించాడు. ఆపస్తంబుని కోపం రవంత శాంతించింది.

"బిడ్డలకు రాజ్యం అప్పగిస్తావా?"

"అవును మహర్షీ"

"ఏ బిడ్డలకు ఈ ఆంధ్ర రాజ్యం అప్పగిస్తావయ్యా"

"నా ఔరస పుత్రులకు"

"మరి రాక్షస పుత్రులకు ఏమిస్తావు?"

"అటువంటి వారు నా కెవరున్నారు మహర్షీ?"

"పిచ్చిరాజా! కీకటదేశాన వెట్టు మొలవకుండా వుంటుందా? ఒక శాబర క్షేత్ర పాలికకు రాజ బీజాన్ని అర్పించావు. అదిప్పుడు మొలిచి మొక్క అయింది. రేపు మాను అవుతుంది. నువ్వు వంచగలవా?

ఆమె మామూలు ద్రవిడ కాంత కాదు.

సాక్షాత్తూ నిశుంభుని ఆమె ముత్తాత! రాజ రక్తం కాదు, కాని పాలనా దక్షత వారిలోనూ ఉంది.

ఆ ఆపస్తంభుని చూస్తేనాకు మతిపోయినంతపని అయింది. ఆంధ్ర మహా సామ్రాజ్యానికి కానున్న అధినేతలా శీవిని ప్రదర్శించాడు. చూస్తావా?" అన్నాడాయన!

పుత్ర దర్శనం అనగానే రాజుకి ఆశలు చిగురించాయి.

ఏనాడో పదకొండు సంవత్సరాలనాడు శ్వేత గిరులకు వినోద యాత్రకు వెళ్ళినప్పుడు తనతో వెట్టాపట్టా లేసుకుని తిరిగిన శబర కాంత అతని మనోపథంలో మెదిలింది. ఎంత అందమయిన రూపు ఆమెది?

నాగ, యక్ష, పౌండ్రక, పుళింద, వజ్ఞ కరుంశ దేశాలలో అంతటి సౌందర్య వతులు ఎక్కడయినా ఉంటారా?

హిమావర్త, ఆర్యావర్త, దక్షిణావర్తాలనే ముల్లోకాలలోనూ అంతటి ఆనంద మందాకిని అయిన క్షేత్ర పాలిక ఉందా? మళ్ళీ ఒక్కసారి ఆమె కన్పిస్తే ఎంత బాగుండును అనుకున్నాడు.

"గురుదేవా! ఆమె కన్పిస్తే మళ్ళీ స్వీకరిస్తాను" అంటూ అండగానే తల ఎత్తి ఆ వంకకు చూచారు మహర్షి!

శాబరి పరుగున వచ్చి రాజు పాదాలను ఆశ్రయించింది. తనయుడు చేతులు ముకుళించి శిరసు వంచి అభివాదం చేశాడు. తనయుని దర్శనం, తనయుని సంభాషణం, తనయుని స్పర్శ ఈ మూడు తండ్రికి అలౌకికమయిన ఆనంద ప్రదాయకాలు!

"నాయనా! నీ పేరేమి?"

"పితృదేవా! నిశుంభుడని నామకరణం చేసింది నా తల్లి." ఆ పేరు ఆంధ్ర విష్ణువు కాలం నించి ఆంధ్రులకు తలనొప్పి.

"నాయనా! విద్యాభ్యాసం ప్రారంభించినావా?"

"అందుకోసమే వచ్చాము. మహర్షి ఆపస్తంబుల వారు నా గురువు కావాలి. వారి ఆశీస్సులతో ... సకల రాజ విద్యలూ నేర్వాలి! ఆ తరువాత శ్వేతగిరుల నుంచి శ్రీశైలం దాకా విస్తరించిన ఆంధ్ర మహాసామ్రాజ్యానికి అధినేతలం కావాలి కదా!" అంటూ సభ వంక పరికిస్తూ చూచాడు బాలకుడు.

క్షేత్ర దాతుడు అంత శీవిని ప్రదర్శించటంతో రాజు రక్తం పొంగింది. ఔరస పుత్రులకు ఆ శీవి రాలేదు మరి!

"నాయనా! నువ్వు ఈ రాజ్యాన్ని పాలిస్తావా తండ్రీ!"

"అవును. మేమే ఆంధ్ర మహాసామ్రాజ్యానికి కానున్న ప్రభువులం" డింభకుని మాటలు ఆలకించిన సభికులు ఉద్వేగంతో కరతాళాలను వినిపించారు.

వారి అంగీకారాన్ని, ఆనందాన్ని తెలిపారు.

మరి కొద్ది సేపు ఆ బాలకుని మాటాడనిస్తే సభ అంతటిని మంత్ర ముగ్ధం చేస్తాడనిపించింది మహర్షికి!

ఆంధ్ర భావం ఎన్ని తరాలకు విస్తరిల్లుతుందో! ఆంధ్ర రక్తం ఎలా సంకీర్ణమవుతుందో ముందుగానే ఊహించాడు మహర్షి!

ఆనందాన్ని భరించలేక తనయుని కౌగలించుకున్న రాజును తన మాటలతో హెచ్చరించాడు.

"రాజా ఈమెను తిరిగి స్వీకరించదలచావా?"

"ఈ బిడ్డ కోసం అలాగే చేయదలచాను మహర్షీ!"

"జాతి సంకరం నరక ప్రాయమయింది నాయనా!"

"ఈ పుత్రుని సన్నిధానం నాకు స్వర్గతుల్యంగా అనిపిస్తోంది మహర్షీ!" అంటూ డింభకుణ్ణి అక్కున చేర్చుకున్నాడు రాజు. శాబరి సంతోషాతిరేకంతో పుల

పెంచిపోయింది. నగరిలో ఆమెకు ఆవాసం కల్పించి నాడు చంద్రభానుడు. ఇది రాణులకు కన్నెర్ర అయింది. రాజు రాక్షస క్షేత్రపాలిక ఆవాసాన్ని విడిచి రావటం లేదు.

క్షేత్ర జాతునికి ఉన్నత వర్గీయుల విద్యా వ్యాసంగాలను కల్పించినాడు. వాని ఉద్ధతి ఆంధ్ర భూమిలో శ్రీశైలకుల పర్వతాల వరకూ ప్రచారమై పోతోంది.

లోకులు అతని గురించి కథలల్లి వర్ణించుకుంటు న్నారు. దీనిని రాజ పత్నులు సహించలేకపోయినారు. ప్రజలకు హితుడు, సన్నిహితుడు వారి మనోగతాలను ఆశలతో నింపుతున్న బాలభానుడు అవుతున్నాడు రాక్షస క్షేత్ర జాతుడు నిశంభుడు!

రాణులు రాజ పుత్రులకు సింహ స్వప్నమయినారు. వారు నిశ్చింతగా నిదురించడం మరచిపోయినారు. ఆపస్తంభ మహర్షి పాదాలను ఆశ్రయించినారు.

''మహర్షీ! ఈ విపరీతమేమయ్యా! రాజు ముందు మాపు లేకుండా ఇటువంటి ఉపద్రవము తెచ్చిపెట్టినా రేమి?

ఆ బాలకుడు ఉద్దండుడు. ప్రజల మాన ప్రాణాలను దోస్తున్నాడు. శాబర క్షేత్ర పాలిక రాజు మనోహరి అయింది.

ఇంక మాగతి ఏమి? మాకు దిక్కు ఏమి?

ఔరస పుత్రులకు భవితవ్యమేమి? ఈ ఆంధ్ర మహాసామ్రాజ్య సంస్థాపకుడు ఆంధ్ర విష్ణువే అయినా నీ వల్లనే ఆంధ్రులకు చరిత్ర ఏర్పడింది కదా!

యజుర్వేదంలో ఆంధ్రపాఠం కల్పించి చిర యశస్సు ఆర్జించిన మహనీయుడవు నీవు.

గృహ్య సూత్రాలను నిర్దేశించినావు. శ్రౌత సూత్రాలను ప్రబోధించినావు. కాని అంతా వ్యర్థమవుతోంది.

ఔరస పుత్రునికి కాక రాక్షస క్షేత్రజాతునికి రాజ్యం అర్పించబడితే ఇది రాక్షస రాజ్యమవుతుంది.

కాని ఆంధ్ర రాజ్యమవుతుందా?

విచక్షణా శాలివి. దూరదృష్టి కల త్రికాలజ్ఞుడవు. సకల విద్యా పారంగతుడవు. ఆంధ్రుడవు.

ఆంధ్రుల ఔన్నత్యాన్ని యమునా తీరం నించి గౌతమీ కృష్ణా నదుల తీరానికి తరలించిన చరిత్ర పురుషుడవు.

ఈ విపత్తునించి ఆంధ్ర జాతిని నీవే రక్షించాలి'' అంటూ తమ మనో వేదనలు నివేదించుకున్నారు.

ఆపస్తంబుడు అరవాలిన కనురెప్పలు అల్లన ఎత్తి చూచాడు.

ఆయన హృదయం కన్నులలో ప్రతిఫలిస్తోంది.

''అవును! మరి సూత్రకారుడను, వేదవిదుడను. ఆంధ్రుడను. ఆంధ్ర పురుషుల అభిమానిని.

రాజ్య భారం ఆశ్రితనూజలకు ప్రత్యేకం అన్న మనువు ధర్మాన్ని సవరించి ఔరస పుత్రులకే అని సూత్రాలను ప్రకటించినవాడను.

ఆనాడు మనుధర్మం నిర్దేశితమయి ప్రపంచాన్ని ఉద్ధరించింది. కాని కొన్ని సూత్రాలు పాటించడం వల్ల కొన్ని వినూత్నమయిన సమస్యలు ఉత్పతిల్లినాయి. ఉద్దాలక, వాజస్నేయుల ఆలోచనా రీతుల్లో, బోధాయనుడు అందించిన వెలుగుజాడల్లో ఆ సూత్రాలను తిరిగి నిబద్ధం చేశాను.

ఔరస పుత్రుడే ఆస్తికి వారసుడు కావాలి అన్నది నా మతం! ఈ విషయం రాజుకు తెలుసు!

కాని అతడు ఔరస పుత్రుల పట్ల కాక వేరు క్షేత్రజాతుని పట్ల ఆసక్తుడయి వున్నాడు. ఇది విచారకరం.

ఆ పుత్రుడున్నంతకాలం అతని మనసు మారదు.

అతని మనసు మారనిదే ఔరసపుత్రులకు మాత్రమే ఆస్తి వారసత్వం కలగాలన్న ఆంధ్రుల సాంప్రదాయం నిలువదు! ఏమి చేయాలో మీరే నిర్ణయించుకొనండి' అంటూ ఆ చోటు విడిచి తపో భూమికి వెళ్ళిపోయినాడు మహర్షి!

## మట్టిని ప్రేమించు - మనిషిని మట్టికరిపించు

దేశం యెకన్నా
మట్టి దైనా
దేశం వెంకన్న
మనిషి దైనా
కాదువాయ్ బోల్లు
జాడ గోల్లు
మరచిన ధర
గురువా మిధ్య
దేశం పలికించి
మట్టి మధ్య
మనిషి ధరకి
కరిచిన తరలించు
మట్టి దేశం
చెర్పేలో మట్టి
జారీలో నాలుగు
అరవాల్లో దిక్కుల
జలియన్ వాలాలో మట్టే
తెలియని కాలాలో సాన్నిహితగా
మనుషులు కలగలుపు
కరిచిన నలుగురి
మట్టి కళ్లల్లోనూ
ఎర్రని కొట్టు
నల్లని దేశం
మట్టి మట్టి
దేశం మనిషికి
మట్టి స్వస్తి




—నందివాడ

అంతఃపురంలో అగ్నికీలలు లేచినాయి.

''ఔరస పుత్రునికి కాక రాక్షస పుత్రునికి రాజ్యాధికారం కలగనీయరాదు'' అన్న నిర్ణయం దృఢతరంగా మనసుల్లో పాతుకుపోయింది. అగ్నిలా రగులుతున్న అంతఃపుర రాజకీయాలలో అసూయ చోటు చేసుకుంది. కసి బుసలు కొట్టింది!

ఆనాడు ప్రాతః కాలంలో వ్యాయామ క్రీడలు ముగించి, గుర్రపు స్వారీ, ఇతర కార్యక్రమాలు పూర్తి అయిన తరువాత కుసుమ రసం త్రాగేందుకు అంతఃపురానికి వచ్చాడు నిశుంభుడు.

అతని తల్లికి వేరే పనులు నియమించబడినాయి!

పరిచారక అందించిన కుసుమ తైలాన్ని గడగడ త్రాగేశాడు. కాలకూట విషం అతని జఠర గుహలో..

''అమ్మా!'' అంటూ ఆర్తనాదం చేశాడు క్షేత్రజాతుడు! క్షేత్ర పాలిక అయిన తల్లి పరుగు పరుగున వచ్చింది.

''ఏమయిందిరా తండ్రీ!'' అంటూ వాపోయింది.

''కసితో నిండిన కలుషిత రాజకీయాలు కాలకూట విషంగా మారినాయమ్మా! జఠరలో ప్రవేశించినాయి. ఒక్కసారి మా తండ్రిని చూడాలి'' అన్నాడు. కన్నుల వాలుతున్నాయి. రాజు ఈ వార్త అందుకుని కృంగిపోయినాడు.

''నా ఆశలు వమ్ము చేస్తావా క్షేత్రజా!'' అన్నాడు.

''అవును తండ్రీ! మేము ఔరస పుత్రులము కాము కదా! ఔరస పుత్రులకే ఆస్తి వారసత్వమున్న ఆంధ్ర సాంప్రదాయం చిరకాలం వర్ధిల్లాలంటే, నా వంటి రాక్షస పుత్రుడు రాజు కారాదు కదా!

ఆంధ్ర బీజాన్ని అందుకున్న ఔరసుడను కాను.

తల్లి పరమపావని! సీతామాతని గుర్తుకు తెచ్చే సాధ్వీమతల్లి! ఆమె ఈ నగరిలో ఉండరాదు.

తిరిగి శ్వేత గిరులకు పోవాలి, అక్కడే శబర సమాజంలో కంటికి కన్పించని ఈ బిడ్డను చూచుకోవాలి!

మీరు ఈ క్షేత్రపాలికను పరిత్యజించగలరా?

అదే నా తుది కోరిక! మీ ఔరసులను మీకే వదిలి మేము పరలోకానికి పయనమవుతున్నాము అంటూ కనులు మూసి తలను వాల్చేశాడు నిశుంభుడు!

అతని ప్రాణావసాన పరివేదన ధ్వనులు ఆ తల్లి గుండె గోడల్ని తాకుతున్నాయి,, తనయుని అంతిమ యాత్ర చూచింది!! శ్వేత గిరుల వైపుగా తిరుగు ప్రయాణ మయింది ఆ అమాయక క్షేత్ర పాలిక!!

